ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

జనగామ ఆర్డీవో కొమురయ్య



తమ్మడపల్లిలో ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ఆర్డీవో

బచ్చన్నపేట, ఏప్రిల్ 26 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, తమకు నచ్చిన అభ్యర్థికి ఓటర్లు ఓటు వేయొచ్చని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు తమ్మడపల్లిలో ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు పోలింగ్ స్లిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో బూత్‌లెవల్ అధికారులు ఓటర్లందరికీ స్లిప్పులు అందజేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఓటరు తమ ఓటును నిర్భయంగా, స్వచ్ఛందంగా వేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను బీఎల్‌వోలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని తహసీల్దార్ నిరంతరం పర్యవేక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, డీటీ ఖాసీం, ఆర్ఐ మున్వరుల్లా, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, కారోబార్ నాగయ్య పాల్గొన్నారు.

సర్కారు దవాఖానల్లోనే మెరుగైన వైద్యం

- **సాధారణ ప్రసవాలకు డాక్టర్లు ప్రాధాన్యమివ్వాలి**
- **జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజు**

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్

బచ్చన్నపేట, ఏప్రిల్ 26 : సర్కారు దవాఖానల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా వైద్యవిధానపరిషత్ సూపరింటెండెంట్ పగిడిపాటి సుగుణాకర్‌రాజుతో కలిసి సందర్శించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హరీశ్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించేలా సేవలందించాలని కోరారు. వైద్యులు, సిబ్బంది 24 గంటలు దవాఖానలో అందుబాటులో ఉంటారనే నమ్మకం కలిగించాలన్నారు. షిఫ్టుల వారీగా సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. మండలంలోని అన్ని సబ్ సెంటర్ల పరిధిలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని హరీశ్‌రాజు కోరారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు చేయాలని, అవసరమైతే తప్ప ఆపరేషన్ చేయొద్దన్నారు. వేసవి నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీదేవి, డాక్టర్ రవీందర్‌గౌడ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ సిద్ధార్థరెడ్డి, డాక్టర్ స్వప్న, ప్రవీణ్, రవళిస్టెల్లా, మానస, మహేశ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి , పీవో భాస్కర్ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.1.61 లక్షలు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

లింగాలఘనపురం, ఏప్రిల్ 26 : మండలంలోని జీడికల్ సీతారామచంద్ర స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని శుక్రవారం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా లక్షా 61 వేల 441 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వంశీ తెలిపారు. గత డిసెంబర్ 12న ఆలయ హుండీలను మహబూబాబాద్‌కు చెందిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సేవాసమితి సభ్యులు లెక్కించారు. ఈసారి కూడా వారే లెక్కించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ నల్లగొండ ఇన్‌స్పెక్టర్ బీ సుమతి, ఆలయ పూజారులు మురళీకృష్ణమాచార్యులు, భార్గవాచార్యులు, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, శంకర్, మల్లేశం, కురెముల మోహన్, మధు, మహబూబాబాద్‌కు చెందిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరసేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదు అందజేత

బాధితురాలికి నగదు అప్పగిస్తున్న సీఐ రఘుపతిరెడ్డి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 26 : ఎస్బీఐ బ్రాంచి ఏటీఎంలో బాధితురాలు పోగొట్టుకున్న రూ.20వేలను పోలీసులు శుక్రవారం తిరిగి అప్పగించారు. అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 20వ తేదీన జనగామ మున్సిపల్ ఆవరణలోని ఎస్బీఐ బ్రాంచి ఏటీఎంలో పెంబర్తికి చెందిన చిన్నబోయిన రేఖ రూ.50వేల నగదును క్యాష్ డిపాజిట్ చేసింది. ఈ క్రమంలో రూ.30 వేల నగదు ఏటీఎం మిషన్ నుంచి వెనక్కు వచ్చాయి. మిగతా రూ.20 వేలు బయటకు రాలేదు. క్యాష్ డిపాజిట్ అయిందనుకున్న రేఖ అక్కడి నుంచి వెళ్లిపోయింది. కాసేపటికి ఆమె మొబైల్ ఫోన్‌కి అమౌంట్ డిపాజిట్ ఫెయిల్డ్ అని మెసేజ్ రావడంతో వెంటనే ఏటీఎం దగ్గరికి చేరుకున్న రేఖకు రూ.20 వేల నగదు కనిపించలేదు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ ఫుటేజీ పరిశీలించారు. ఏటీఎంలోకి వచ్చిన ఓ కస్టమర్‌కు రూ.20 వేల నగదు లభించిందని పోలీసులు గుర్తించారు. ఆ కస్టమర్ నుంచి రూ.20 వేలను రికవరీ చేసి బాధితురాలు రేఖకు శుక్రవారం తిరిగి అప్పగించినట్లు సీఐ రఘుపతిరెడ్డి పేర్కొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

మాజీ మంత్రి ఎర్రబెల్లి పూజలు

పూజలు చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో కల్యాణోత్సవాలు ఘనంగా జరుగుతుండగా, శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించారు. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నవధాన్యాలతోపాటు, ముత్యం పగడాన్ని ధ్వజస్తంభ పునాదిలో వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసిన గ్రామస్తులను అభినందించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో రూ.10లక్షలు మంజూరు చేశానని, దీంతో హోమశాల, ఇతర వసతులు కల్పించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాజీ మంత్రి ఎర్రబెల్లికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎర్రబెల్లి పేరున భక్తులకు అన్నదానం చేశారు. మరోవైపు చినమడూరులో జరిగిన కంఠమహేశ్వరస్వామి వేడుకలకు ఎర్రబెల్లి హాజరై పూజలు చేశారు.

వివాహ వేడుకలకు హాజరు

మండల కేంద్రంలోని భార్గవీ గార్డెన్‌లో పసుల రవి కూతురు శివానీ వివాహం అదే గ్రామానికి చెందిన బొందుగుల రమేశ్ కుమారుడు నవీన్‌కుమార్‌తో జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వరించి కానుకలను అందించారున. పెదమడూరు శివారు పర్రెల తండాలో బీఆర్ఎస్ కార్యకర్త బానోత్ అచ్చమ్మ-నర్సింహ కూతురి వివాహానికి హాజరై వధూవరులను ఆయన ఆశీర్వించారు.

కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు తీగల దయాకర్, పల్లా సుందర్‌రాంరెడ్డి, ఈదునూరి నర్సింహారెడ్డి, గోలి ఉప్పల్‌రెడ్డి, కారుపోతుల భిక్షపతి, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, తోట కూరి కిష్టయ్య, దశరథ, కారుపోతుల యాదగిరి, కుతాటి నర్సింహులు, గడ్డం రాజు, వంగ అర్జున్, నల్ల ఉమేశ్, బానోత్ నవీన్, పానుగంటి కృష్ణ, బానోత్ కిరణ్, రవి, లింగం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి రోజారాణి

నాగిరెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న రోజారాణి

బచ్చన్నపేట, ఏప్రిల్ 26 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి సేకరించిన వడ్లను రైస్‌మిల్లులకు త్వరగా తరలించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్, ఇటికాలపల్లి, గంగాపూర్, రామచంద్రాపూర్, కొన్నె గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. రోజారాణి మాట్లాడుతూ కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతంపై సంబంధిత రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లర్లకు పంపాలన్నారు. అనంతరం చల్లా మిల్లు, లక్ష్మీవెంకటేశ్వర, లక్ష్మీశ్రీనివాస, శ్రీ మిత్ర రైస్ మిల్లులను ఆమె పరిశీలించారు. మిల్లు యజమానులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపించి త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఏఈవో బుర్రా విఘ్నేశ్వరి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎర్రబెల్లి

కొడకండ్ల : మండలంలోని కడగుట్ట తండాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సూర్య కుమారుడు నవీన్-మనీషా వివాహం శుక్రవారం జరిగింది. వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, మండల కేంద్రంలోని సీతారామ గార్డెన్‌లో బీఆర్ఎస్‌వీ పట్టణ అధ్యక్షుడు పిల్లల సాయి సోదరి అఖిల-అనిల్‌కుమార్‌రెడ్డి వివాహ వేడుకలకు ఎర్రబెల్లి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, టీఎస్ ఈజీసీ మాజీ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేశగాని సతీశ్, నాయకులు మసురం వెంకటనారాయణ, భూక్యా మంగ్యానాయక్, సోమానినాయక్, శ్రీనునాయక్, శోభన్ పాల్గొన్నారు.

వివాహ వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

వధూవరులకు ఎమ్మెల్యే పల్లా ఆశీర్వాదం

లింగాలఘనపురం, ఏప్రిల్ 26 : మండలంలోని వడిచర్లలో ఎంపీటీసీ గండి మంగమ్మ-యాదగిరి పెద్ద కుమారుడు చంద్రశేఖర్ వివాహం మమతతో శుక్రవారం జరిగింది. వివాహ వేడుకలకు ముఖ్యఅతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, అంతగల్ల రాంచందర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, గువ్వల రవి, దయ్యాల గణేశ్, గాదెపాక విష్ణు పాల్గొన్నారు.

నేడు, రేపు కట్కూర్‌లో దుర్గామాత వేడుకలు

ముస్తాబైన దుర్గామాత ఆలయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 26 : మండలంలోని కట్కూర్‌లో ఈ నెల 27, 28 తేదీల్లో దుర్గామాత వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, మాజీ సర్పంచ్ ముశిని సునీతారాజుగౌడ్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. శనివారం గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, మాతమ్మతో పాటు దుర్గామాతకు బోనాలు సమర్పిస్తారని వారు వెల్లడించారు. ఆదివారం ఊరంతా వనభోజనాలకు వెళ్తారని వారు చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గ్రామంలోని అన్ని కుల సంఘాలు, అన్ని పార్టీల నాయకులు సమన్వయంతో కలిసి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

బెడిసికొట్టిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వ్యూహం

సమావేశానికి డైరెక్టర్లు హాజరుకాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

పాలకుర్తి రూరల్ , ఏప్రిల్ 26: పాలకుర్తి ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం శుక్రవారం వీగిపోయింది. ఎఫ్ఎస్‌సీఎస్‌లో 13 మంది డైరెక్టర్లు ఉండగా వీరిలో గతంలో తొమ్మిది మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసి డీసీవోకు లేఖ అందించారు. బీఆర్ఎస్‌కు చెందిన చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ కారుపోతుల వేణు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణతో సభ్యులు అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టారు దీంతో డీసీవో రాజేందర్‌రెడ్డి శుక్రవారం పీఎస్‌సీఎస్ పాలకవర్గంతో సమావేశం నిర్వహించారు. అవిశ్వాసం పెట్టిన సభ్యులు గైర్హాజరు కావడంతో అవిశ్వాస తీర్మా నం వీగిపోయినట్టు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఈ సమావేశానికి సహకార అధికారి కొర్నేలియస్, కోఆపరేటివ్ బ్యాంక్ ఎండీ సత్యనారాయణరెడ్డి, సిబ్బంది పుస్కూరు మధుకర్‌రావు, రాసాల దయాకర్, వేల్పుల వేణు, కత్తుల రాజు హాజరయ్యారు.

బెడిసికొట్టిన ఎమ్మెల్యే ఎత్తుగడ..

పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మామిడాల యశస్వినీరెడ్డి ఎన్నికై నాలుగు నెలలు గడుస్తున్న క్రమంలో తొలిసారిగా ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు చెందిన ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌ను తొలగించే ప్రయత్నంలో భాగంగా తమ పార్టీ సభ్యులతో వారిపై అవిశ్వాస తీర్మానం పెట్టించారని పలువురు పేర్కొన్నారు. అవిశ్వాసం పేరుతో ఎమ్మెల్యే వేసిన ఎత్తుగడ బెడిసికొట్టిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన రాజకీయ చతురతతో వ్యవహరించడంతో అవిశ్వాసం వీగిపోయింది. దీంతో బీఆర్ఎస్ పైచేయి సాధించినట్టయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

శ్రీనివాస్ (ఫైల్)

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 26 : రోడ్డు ప్రమాదంలో హోంగార్డు దుర్మరణం చెందిన ఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడేనికి చెందిన వారాల శ్రీనివాస్(40) జనగామ అర్బన్ పీఎస్‌లో కారు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నుంచి వెళ్తుండగా బైక్ అదుపుతప్పడంతో పూలకుండిని ఢీకొని మృతి చెందాడు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన తన బంధువులను పరామర్శించి తిరిగి వస్తుండగా దుర్ఘటన జరిగింది. మృతుడికి భార్య రాజేశ్వరితోపాటు ఇద్దరు కుమారులు, తల్లి ఉన్నారు. అందరితో కలుపుకోలుగా ఉండే శ్రీనివాస్ మృతితో పోలీసులతోపాటు బంధుమిత్రులు విషాదంలో మునిగిపోయారు. శ్రీనివాస్ మృతదేహానికి శుక్రవారం పలువురు పోలీసు అధికారులతోపాటు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని జాఫర్‌గూడేనికి తరలించారు.

గుర్తుతెలియని రైలు ఢీకొని ఒకరు మృతి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 26 : జనగామ రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతున్న ఓ వ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెందాడు. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్‌నగర్‌కు చెందిన మబ్బు రాజు (27) కొమురవెల్లి ఆలయానికి వెళ్లేందుకు జనగామ రైల్వే స్టేషన్‌లో గురువారం అర్ధరాత్రి పట్టాలు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం రాజు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రమణారెడ్డి వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో మరొకరు..

మైసయ్య(ఫైల్)

నర్మెట, ఏప్రిల్ 26: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని మచ్చుపహాడ్ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై శ్రీకాంత్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మచ్చుపహాడ్‌కు చెందిన కొంపెల్లి మైసయ్య శుక్రవారం ఉదయం సూర్యబండతండా వైపు మార్నింగ్ వాక్ చేస్తుండగా నర్మెటకు చెందిన కొత్త కుమార్ అజాగ్రత్తగా వాహనం నడుపుతూ ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మైసయ్యను జనగామలోని దవాఖానలో చేర్చగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి ఒక్కరూ బీమా కలిగి ఉండాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 26 : మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బీమా కలిగి ఉండాలని పంచాయతీ కార్యదర్శి నర్మద అన్నారు. శుక్రవారం మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ.15లక్షల బీమా కవరేజ్ పాలసీని పోస్ట్ ఆఫీస్‌లో రూ.755 చొప్పున పోస్టుమెన్ సందీప్ ద్వారా ప్రీమియం చెల్లించారు. సంబంధిత పత్రాలను కారోబార్, రాజేశ్, వాటర్‌మెన్ గజ్జల భిక్షపతి, సఫాయి ఆరూరి యాదగిరికి అందజేసినట్లు నర్మద తెలిపారు.

అదనపు గది, ఆర్చి నిర్మాణానికి భూమిపూజ

అదనపు గది నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

లింగాలఘనపురం, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయంలో అదనపు గది, ఆర్చీ నిర్మాణాలకు శుక్రవారం ఆలయ కమిటీ బాధ్యులు భూమిపూజ చేశారు. వీరన్నగుట్ట గుహలో వెలిసిన వీరభద్రస్వామి కల్యాణ వేడుకలను ఏటా మహా శివరాత్రి రోజు గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలని తీర్మానించుకుని స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఆలయ పురోహితుడు అవ్వారు ఉమానాథశర్మ నేతృత్వంలో శుక్రవారం అదనపుగది, ఆర్చీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండ్ల సత్తయ్య, మాజీ ఉప సర్పంచులు కేమిడి కవితావెంకటేశ్, కేమిడి వీరస్వామి, నాయకులు ఏదునూరి వీరన్న, కేలపు లక్ష్మీనారాయణ, చెన్నూరి మల్లేశం, శివశంకర్, నీలం నర్సయ్య పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ఏబీవీ విద్యార్థి ప్రతిభ..

సంగీత

జనగామ, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జనగామ ఏబీవీ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బి.సంగీత హాల్‌టికెట్ నంబర్ 240310244829 అనే విద్యార్థిని ఆల్ ఇండియా ర్యాంకు 2253 సాధించింది. మరో 28మంది ఏబీవీ విద్యార్థులు అడ్వాన్స్‌కు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కనకరాజు తెలిపారు. ఇంటర్ ఫలితాల్లోనూ రాష్ట్రస్థాయి మార్కులు 468/470, 467/470 సాధించడంపై విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

బుగులు వెంకన్నకు వెండి కిరీటం బహూకరణ

కిరీటాన్ని అందిస్తున్న రాఘవరావు, జీవన్ కుటుంబ సభ్యులు

చిల్పూరు, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి వారికి రూ.1.60 లక్షల విలువైన వెండి కిరీటాన్ని భక్తులు శుక్రవారం అందజేశారు. 706 గ్రాముల వెండి కిరీటం, 0.13 గ్రాముల బంగారు లక్ష్మీదేవిని హైదరాబాద్ నగరం నాగోలుకు చెందిన భక్తులు పాలకుర్తి రాఘవరావు, జీవన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంకటేశ్వరుడు మా ఇలవేల్పు అన్నారు. మా కుటుంబ సభ్యులు కోరిన కోర్కెలు నెరవేరుస్తున్న స్వామివారికి కిరీటాన్ని మొక్కుగా సమర్పించినట్లు తెలిపారు. అనంతరం రాఘవరావు, జీవన్ కుటుంబ సభ్యులను ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణ మాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, కృష్ణ, మహేశ్, విశాల్, రాజశేఖర్, అజయ్, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీమా కలిగి ఉండాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 26 : మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బీమా కలిగి ఉండాలని పంచాయతీ కార్యదర్శి నర్మద అన్నారు. శుక్రవారం మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ.15లక్షల బీమా కవరేజ్ పాలసీని పోస్ట్ ఆఫీస్‌లో రూ.755 చొప్పున పోస్టుమెన్ సందీప్ ద్వారా ప్రీమియం చెల్లించారు. సంబంధిత పత్రాలను కారోబార్, రాజేశ్, వాటర్‌మెన్ గజ్జల భిక్షపతి, సఫాయి ఆరూరి యాదగిరికి అందజేసినట్లు నర్మద తెలిపారు.

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఏప్రిల్ 26 : మండలంలోని కొన్నెకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోడూరి శివకుమార్‌గౌడ్ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం గ్రామంలోని పిట్టల ఇస్తారి, శ్యామల కుమార్తెతోపాటు గొల్లపల్లి బాలయ్య, రాజమణి కుమార్తె వివాహాలు జరిగాయి. వివాహ వేడుకలకు శివకుమార్‌గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. పట్నంశెట్టి భద్రయ్య, పసుల సూరి, పసుల కమలాకర్, నాగపురి భిక్షపతి, బాలరాజు, యాట మహేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

పాలకుర్తి, ఏప్రిల్ 26: మండలంలోని శాతాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రైమరీ స్కూల్‌లో చేర్పించేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అడ్మిషన్లకుగాను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీ మల్లేశ్వరి చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తప్పని సరిగా తమ పిల్లలను అంగన్‌వాడీకేంద్రాలకు పంపాలని కోరారు. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తే కోడిగుడ్డుతో మధ్యాహ్నం భోజనం, 3గంటలకు స్నాక్స్ ఇస్తారని మల్లేశ్వరి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వీరమణి, కవిత, ఏఎన్ఎం సునంద, ఆశ కార్యకర్తలు మంజుల, సుమలత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.

NTW-323248

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182